# శ్రీ అభయ హాస్పిటల్స్ ఘనత

# చిన్నారికి అరుదైన ఆపరేషన్



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



చందమామ లాంటి అందమైన మోముపై ప్రతిక్షణం చిరునవ్వుతో అతి సాధారణంగా కనిపించే ఆయన చిన్నారుల పాలిట ఓ అభినవ బ్రహ్మ.. అమాయకమైన అతని చూపుల్లో చిన్నారుల పట్ల ఆత్మీయత తొంగి చూస్తుంటుంది.. సునిశిత నైపుణ్యం నేర్చిన అతని చేతుల్లో తడారని ప్రేమ జాలు వారుతుంది.. ఎల్లలు ఎరుగని అతని ఆలోచనల్లో చిన్నారుల అమోఘమైన భవిష్యత్తు.. దార్శనికత ఉట్టి పడుతుంది... నిరంతరం పిల్లల కోసం, పేదల కోసం, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికి ఆయన హృదయంలో అలుపెరగని బాధ్యత పరితపిస్తుంటుంది. ఇంతకూ ఆయనె వరనేగా మీ సందేహం.. ఇంకెవరో కాదు.. కూరపాటి పిల్లల హాస్పిటల్, శ్రీ అభయ హాస్పిటల్స్ అధినేత, ప్రముఖ పీడియాట్రిక్ వైద్య నిపుణులు డా. కూరపాటి ప్రదీప్ కుమార్.

వృత్తి రిత్యా చిన్నారుల వైద్య నిపుణులు.. ప్రవృత్తి రిత్యా సహృదయ శీలి.. హాస్పిటల్ అంటే కేవలం భారీ ఎమ్మారై మిషన్లు, అత్యాధునిక సిటీ స్కాన్లు, రకరకాల యంత్ర శస్త్ర చికిత్సల సరంజామా మాత్రమే కాదనీ... ఆసుపత్రులంటే అతి సామాన్యులను కూడా అక్కున చేర్చుకునే ఆధునిక దేవాలయాలని డా.ప్రదీప్‌కుమార్ అభిప్రాయ పడుతుంటారు. చిన్నారులపై వారి తల్లి దండ్రులు కట్టుకున్న కలల సౌధాన్ని నిక్కచ్చిగా నిలిపి వారి జీవితాల్లో నవ వసంతాలు పూయించే అసలు సిసలైన వైద్య నారాయణుడు, ఆధునిక ధన్వంతరి డా.ప్రదీప్ కుమార్. అందుకే ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు, చుట్టుపక్కల జిల్లాల పేషెంట్లు సైతం ఆయన వైద్యం కోసం చూస్తుంటారు. పిల్లలకు సుస్తి చేసినపుడు ఆయన చేత వైద్యం అందుకోవాలని చాలా మంది పేరెంట్స్ కోరుకుంటారు. ఇప్పటికే ఎందరో చిన్నారులకు తన వైద్యం చేత ప్రాణాలు నిలిపిన డా.ప్రదీప్ కుమార్, సుమారు మూడు వందల మందికి పైగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిట్టి బుజ్జాయిలకు సంవత్సరాలుగా ఉచిత వైద్యం అందిస్తూ వైద్య నారాయణుడిలా పేరు తెచ్చుకున్నారు.

### నవజాత శిశువుకు అరుదైన ఆపరేషన్ సక్సెస్

సరిగ్గా ఎనిమిది రోజుల కిందట అప్పుడే పుట్టిన నవజాత శిశువు అరుదైన కాంటింజెంటియల్ డయాఫ్రాగ్మాటిక్ హెర్నియాతో బాధపడుతూ ఉండగా తొలుత కూరపాటి చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో చిన్నారిని పరీక్షించిన డా.ప్రదీప్‌కుమార్ అరుదైన సమస్యతో శిశువు జన్మించినట్టు గుర్తించి కేవలం ఎనిమిది గంటల్లోనే తమ వైద్య బృందంతో ఖమ్మంలోని శ్రీఅభయ హాస్పిటల్‌లో అత్యంత రిస్కుతో కూడిన ఆపరేషన్ (సర్జరీ) విజయ వంతంగా పూర్తి చేయించి ఎనిమిది రోజుల అనంతరం శనివారం ఆ చిన్నారిని హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ చేసి, తల్లిదండ్రుల కండ్లల్లో కోటి కాంతులు చూసి ఆనందం వ్యక్తం చేశారు. శ్రీ అభయ హాస్పిటల్‌లో చిన్నారికి విజయ వంతంగా సర్జరీ పూర్తిచేసి నూతన జన్మను ప్రసాదించిన వారివైద్య బృందం డా.ప్రదీప్‌కుమార్, ప్రముఖ పీడియాట్రిక్ సర్జన్ డా.ప్రతాప్ రెడ్డి, డా.రత్నకుమార్, డా. బ్రహ్మకుమార్ గారికి బాలుడి తల్లిదండ్రులతో పాటు పలువురు జిల్లా ప్రముఖులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ అరుదైన ఆపరేషన్‌కు సంబంధించి శనివారం ప్రసారమాధ్యమాల్లో వెల్లడి కావడంతో శ్రీ అభయ హాస్పిటల్స్ అధినేత డా. ప్రదీప్ కుమార్‌కు, ఆయన వైద్య బృందానికి సర్వత్రా ప్రశంసలు అందుతున్నాయి.

